# ప్రజాశక్తి

శనివారం 2 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సిఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ నాగేశ్వరరావు

## 6న 'వెలిగొండ' ప్రారంభం.?

- ప్రాజెక్టును ప్రారంభించనున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి.!
- ప్రస్తుతం సొరంగాలు ప్రారంభం వరకే..
- నీటి విడుదల వచ్చే సీజన్‌లో..!

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతి 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు'ను ఈ నెల ఆరున ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులకు సమాచారం అందింది. సిఎం పర్యటించనున్న నేపథ్యంలో అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు పోలీసు అధికారులతో కలిసి ప్రాజెక్టు వద్ద శుక్రవారం పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణం తుది దశలో ఉంది. ఇంకా అరకొర పనులు మిగిలివున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసిపి ప్రభుత్వం ప్రారంభానికి సన్నాహాలు చేస్తోంది. తద్వారా పశ్చిమ ప్రకాశంలో ఎన్నికల్లో ఓట్ల లబ్ధి పొందేందుకు హడావుడి జరుగుతోంది.

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగింది. నాలుగేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు పాతికేళ్లు దాటింది. నేటికీ పూర్తి స్థాయిలో పనులు కాలేదు. కృష్ణా జలాలు సొరంగ మార్గాల ద్వారా నల్లమల జలాశయంలో నింపేందుకు మాత్రమే మార్గం సుగుమం అయ్యింది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం 1996 మార్చి 5న శంకుస్థాపన చేసిన అప్పటి సిఎం చంద్రబాబు ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని మరిచారు. ఆ తరువాత కాలంలో కీర్తిశేషులు అప్పటి సిఎం డాక్టర్ వైఎస్ రాజ శేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు పనులకు 2004 అక్టోబర్ 27న భూమిపూజతో ▶ 2లో

## పశ్చిమ ప్రాంతమే కీలకమా.?

- పట్టు సాధించే దిశగా టిడిపి వ్యూహం
- 10న మార్కాపురానికి చంద్రబాబు రాక
- త్వరలో నారా లోకేష్ శంఖారావం అక్కడ నుంచే..
- మాగుంట వైసిపిని వీడటంతో మారుతున్న సమీకరణలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

**పాలక, ప్రతిపక్ష పార్టీల దృష్టంతా ఇప్పుడు పశ్చిమ ప్రాంతంపైనే పడింది. ఎందుకంటే ఇక్కడ పాలకపక్షానికి పట్టుంది. ప్రతిపక్షానికి ఆశించిన స్థాయిలో పట్టులేదు. పార్టీల సామా జిక పునాదుల రీత్యా ఈ ప్రాంతం తెలుగుదేశం పార్టీకి కొంత ఇబ్బందిగానే మారింది. నియో జకవర్గాల పునర్విభజనలోనూ ఇదే జరిగింది. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ ఇక్కడ పట్టు కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతుండగా.. ఈ పాటికే ఉన్న బలాన్ని నిలుపుకునేందుకు వైసిపి కూడా గట్టిగానే దృష్టి సారించింది. అభ్యర్థులను కూడా తర్జుమా చేసి అక్కడున్న కీలకమైన సిట్టింగులకు మళ్లీ టిక్కెట్లు ఇచ్చారు.**

ఇప్పుడు అక్కడ బలం కోసం తెలుగుదేశం అడుగులు వేస్తోంది. గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం నియోజకవర్గాల్లో కీలకంగా పట్టు కోసం వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తు న్నారు. రెండు నియోజకవర్గాలకు అభ్యర్థులను మొదటి జాబితాలో ఖరారు చేయలేదు. దీంతో ఈ నియోజకవర్గాల్లో కొంత సందిగ్ధం నెలకొంది. పొత్తుల్లో టిక్కెట్లపై అవగాహనకు రాలేకపోతున్నారు. ఇదొక ప్రతిష్టంభనకు దారితీస్తోంది. దీన్నుంచి వీలైనంత త్వరగా తెలుగుదేశం బయటపడాల్సిన పరిస్థితి కూడా కనిపిస్తోంది. తెలుగుదేశం పార్టీకి స్వతహాగా తూర్పు నియోజకవర్గాల్లో బలముంది. గెలుపు నకు అవకాశాలున్నాయి. అయితే పశ్చిమ ప్రాంతమే గడ్డుగా మారింది. తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలోనూ ఈ ప్రాం తంలోని కీలకమైన మూడు నియోజకవర్గాలు వైసిపికి దక్కాయి. మొన్న ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి. రాష్ట్రం చీలాక రెండు సార్లు జరిగిన ఎన్నికల్లోనూ తెలుగుదేశం అభ్యర్థులు గెలవలేక పోయారు. దీన్నుంచి బయటపడేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దృష్టి సారించారు. గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి ఇన్‌ఛార్జులుగా ఉన్నారు. వైపాలెంలో ఎరిక్షన్ బాబును అభ్యర్థిగా ప్రకటించారు. ఇప్పుడు ఇక్కడ పార్టీని బలోపేతం చేసే దిశగా స్థానిక ఇన్‌ఛార్జిలు తీవ్రంగానే దృష్టి సారించారు. అయితే ఆర్థిక బలహీనతలు నేతలను వెంటాడుతున్నాయి. పైగా బీసీలు తెలుగుదేశం పార్టీకి తగ్గారు. వీరిని సమీకరించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రాంతంలోని కీలకస్థానాలను ఈ సారైనా గెలుచుకునేందుకు ▶ 2లో

## సజావుగా ఇంటర్ పరీక్షలు

- 1062 మంది విద్యార్థులు గైర్హాజరు
- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా పటిష్టంగా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఒంగోలు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలను సందర్శించి.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను పరిశీలిం చారు. కళాశాలలో పరీక్షలు జరుగుతున్న అన్ని గదులనూ సందర్శించటంతో పాటు సిసిటివి కంట్రోల్ రూమును కూడా పరి శీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిగేలా చూడా లని జిల్లా కలెక్టర్, చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను శుక్రవారం నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల్లో 44,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, అందులో 21,570 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 23,163 మంది రెండో సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకున్నామన్నారు. జిల్లాలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా అవసరమైన పోలీసు బందోబస్తు పటిష్టంగా చేపట్టామన్నారు. కలెక్టర్ వెంట నారాయణ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మాధవరావు పాల్గొన్నారు.

ఇంకొల్లులో కాలికి దెబ్బ తగిలి.. సరిగ్గా నడవలేని విద్యార్థికి సహకరిస్తున్న పోలీసు, ఆటోడ్రైవర్

### 1062 మంది గైర్హాజరు

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల తొలి రోజు 1062 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొదటి సంవత్సరం పరీక్షలకు సాధారణ విద్యార్థులు 20,295 మందిని కేటాయించగా, 19,233 మంది హాజరయ్యారు. 1062 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2539 మందిని కేటాయించగా 2154 మంది హాజరు కాగా 385 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఒ) ఏ.సైమన్ విక్టర్ జిల్లాలోని ఆరు పరీక్షా కేం ద్రాలను సందర్శించి పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పరీక్షల కమిటీ, డిఐఇఒ సభ్యులు 14 కేంద్రాలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ 38 కేంద్రాలు మొత్తం 58 కేంద్రాలను అధికారులు పరిశీలించారు. ఎలాంటి మాస్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

విద్యాదీవెన చెక్కును విద్యార్థులకు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

### పేదరికం నుంచి బయటపడాలంటే

## చదువు ఒక్కటే మార్గం

### కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేదరికం నుండి బయటపడాలంటే చదువే ఏకైక మార్గమని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పిల్లల ఉన్నతవిద్య కలలను నిజం చేస్తూ జగనన్న విద్యాదీవెన పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. 2023-24 త్రైమాసికానికి సంబంధించిన విద్యా దీవెన నిధులను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో నేరుగా జమ చేసే కార్యక్రమంను కష్ణా జిల్లా పామర్రులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించగా, బాపట్ల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఎస్సి, ఎస్టీ, బిసి, ఇ బి సి, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ మరియు కాపు వర్గాలకు చెందిన 29,402 మంది విద్యార్థులకు సంబంధించిన 24 కోట్ల 82 లక్షల రూపాయలను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదరికం నుండి బయటపడేసే సాధనం చదువని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యారంగం లో వెచ్చించి పలు విప్లవాత్మక మార్పులను తెచ్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి అర్జున్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారిణి జె రాజ డిబోరా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రకాశం , వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంతమే కీలకమా.?

(మొదటిపేజీ తరువాయి)

సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 10న చంద్రబాబు మార్కాపురానికి రానున్నారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభలు ఈ ప్రాంతం నుంచే మొదలుకానున్నాయి. గిద్దలూరు, మార్కాపురం, వైపాలెంలో ఈ నెల 3న లోకేష్ పర్యటించాల్సి ఉండగా హఠాత్తుగా వాయిదా వేశారు. మాగుంట పార్టీలో చేరాక మళ్లీ తేదీలు ఖరారవుతాయని నేతలకు సమాచారం అందింది. అయితే వారం రోజులుగా ఇందుకోసం ఇన్‌ఛార్జిలు అహర్నిశలూ పనిచేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ సారి ఇక్కడ గెలవకపోతే భవిష్యత్‌లో కష్టమనే చర్చ కూడా లేకపోలేదు. పైగా మూడు నియోజకవర్గాల్లో సిట్టింగులపై వ్యతిరేకత రావడంతో వారిని మార్పులు చేశారు. వేరే నియోజకవర్గాలకు పంపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా కొండపికి రాగా గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలను అటూఇటూ మార్చారు. ఇలాంటి అనుకూలమైన పరిస్థితుల్లో కూడా గెలవకపోతే నష్టపోతామనే భావన తెలుగుదేశం నేతల్లో ఉంది. గతేడాది చంద్రబాబు ఈ ప్రాంతంలో పర్యటించారు. వైపాలెంలో దాడులు కూడా జరిగిన సంగతి తెలిసిందే.. ఇప్పుడు లోకేష్ పర్యటనకు భారీగా సమీకరణకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీలో చేరికలు పెరిగాయి. ఇక ఈ ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్టుపై తెలుగుదేశం నేతలు కూడా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పాటు మార్కాపురం జిల్లాను ఎజెండాగా తీసుకున్నారు. గతంలోనే దీన్ని ప్రకటించారు. వీటిని ప్రజల్లో తీసుకొనిపోయి ఎన్నికల్లో గెలవాలనే ఆలోచనలో గట్టిగా ఉన్నారు. పాలకపక్షం కూడా ఈ ప్రాంతంపై పెద్దగా దృష్టి సారించలేదు. ఎటూ బలముందనే భావనతో నిర్లక్ష్యం చేసింది. మార్కాపురం జిల్లా కోసం పోరాటాలు సాగాయి. పట్టించుకోలేదు. మంత్రిపైనా అసంతృప్తి ఉంది. వీటన్నింటినీ పారద్రోలేందుకు వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు సన్నాహాల్లో ఉన్నారు. పునరావాసం పూర్తికాలేదు. గ్రామాలు ఖాళీ చేయలేదు. ఎన్నికల్లో హడావుడిగా శిలాఫలకం చేసేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు తాము అధికారంలోకి రాగానే వెలుగొండను ప్రారంభిస్తామని తెలుగుదేశం నేతలు చెబుతున్నారు. వెలుగొండ ఎన్నికల్లో కీలక ఎజెండాగా మారనుంది. ఇది ఏ పార్టీకి ఎలా ఉపయోగపడుతుందో చూడాలి. ఇక రాజకీయ సమీకరణల్లోనూ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. ఆత్మగౌరవం కోసం తాను పార్టీని వీడుతున్నానని ప్రకటించిన సంగతి తెలిసిందే తన కుమారుడు ఎంపీగా పోటీ చేస్తారని ప్రకటించారు. తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన రాక వల్ల పార్టీకి కొంత బలం పెరిగినట్లే. ఆర్థికంగానూ కొంత వెసులుబాటు కలుగుతుందని తెలుగుదేశం నేతల్లో చర్చ సాగుతోంది. మాగుంట వల్ల వైసిపికి ఎంత నష్టం? టిడిపి పార్టీకి ఎంత బలం? అనే చర్చలు మొదలయ్యాయి. మరో వైపు వైసిపి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో బలమైన రాజకీయ నేతలను పక్కనబెట్టింది. ఎంపీ మాగుంటతో పాటు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కూడా పక్కన బెట్టారు. వీరంతా పార్టీకి కీలకంగా ఉన్న నేతలు. నెల్లూరు జిల్లాలోనూ వైసిపి నుంచి బలమైన నేతలు బయటకు వచ్చారు. వారి ప్రభావం, చర్చలు ఇక్కడా కని పిస్తున్నాయి. మరోవైపు బలమైన అభ్యర్థులను ఎంపీలకు పెట్టేందుకు రెండు పార్టీలూ పావులు కదుపుతున్నాయి. ఒంగోలు పార్లమెంటు పరిధిలో వైసిపి నుంచి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, టిడిపి నుంచి మాగుంట రాఘవరెడ్డి బరిలో ఉండనున్నారు. వీరిద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారనుంది. ఇప్పటివరకూ ఎంపీ మాగుంట కోసం గట్టిగా నిలబడ్డ నేతలు ఎలా వ్యవహరిస్తారనేదీ చూడాల్సి ఉంది.

**3న వైపాలెంలో లోకేష్ పర్యటన వాయిదా**

యర్రగొండపాలెంలో ఈనెల 3న జరగాల్సి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమం వాయిదా పడినట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరనున్న నేపథ్యంలో ఆయన టిడిపిలో చేరిన తర్వాత శంఖారావం కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయాలని అధిష్టానం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

# 6న 'వెలిగొండ' ప్రారంభం.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. డాక్టర్ వైఎస్ఆర్ కాలంలో రెండు సొరంగ మార్గాల పనులు ప్రారంభమయ్యాయి. గొట్టిపడియ, సుంకేసుల, కాకర్ల డ్యామ్‌లు కూడా వైఎస్ఆర్ కాలంలో 70 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రాజెక్టులో కీలకమైన పని ఏదైనా ఉందంటే సొరంగ మార్గాల నిర్మాణమే అని చెప్పాలి. నల్లమల అటవీ భూగర్భంలో 18.8 కిలో మీటర్ల దూరం త్వవ్వగలిగితే కొల్లంవాగు వద్ద కృష్ణా జలాలు వచ్చే అవకాశం ఉంది. మొదటి సొరంగం 2021లో పూర్తయింది. అందులో లైనింగ్ పనులు ఒక కిలో మీటరు దూరం జరగాల్సి ఉంది. రెండవ సొరంగం ఇటీవలే పూర్తి చేశారు. అందులో 6 కిలో మీటర్ల మేర లైనింగ్ పనులు జరగాల్సి ఉంది. సిఎంగా జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సొరంగం రెండు కిలో మీటర్లు, రెండవ సొరంగం 7.5 కిలో మీటర్ల దూరం తవ్వగలిగారు. లైనింగ్ పనులు పూర్తి కాకపోయినా నీటిని విడుదల చేయొచ్చని అధికారులు అంటున్నారు. నీటి సరఫరా నిలిపివేసిన సమయంలో మిగిలిపోయిన లైనింగ్ పనులు చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతున్నారు. కొల్లంవాగు వద్ద హెడ్ రెగ్యులేటర్ పనులన్నీ గతంలో పూర్తి చేశారు. గేట్లు కూడా ఏర్పాటు చేశారు. సొరంగ మార్గాల నుంచి 22.5 కిలో మీటర్ల దూరం ఫీడర్ కెనాల్ కూడా పూర్తయింది. ఫీడర్ కెనాల్ మార్గంలో కొండను తొలిచి సొరంగాన్ని నిర్మించారు. నీటిని విడుదల చేసేందుకు శ్రీశైలం జలాశయంలో 820 అడుగుల్లో నీటి మట్టం ఉంది. అది 840 అడుగుల మట్టానికి చేరుకుంటేనే వెలిగొండ జలాశయానికి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. వర్షాలు కురిసి... శ్రీశైల జలాశయంలో 840 అడుగుల మట్టానికి చేరుకుంటే అవకాశం ఉంటుంది. నల్లమల జలాశయంలో నీటిని నింపినా పశ్చిమ ప్రకాశంలో ఎటు చూసినా సుమారు 100 కిలో మీటర్ల మేర భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందని జియాలజిస్టులు అంటున్నారు. సిఎం జగన్ ఈ నెల 6న వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తారని ప్రచారం జరుగుతోంది. వెలిగొండ సొరంగాలను ప్రారంభించినా... నీటి విడుదల మాత్రం వచ్చే సీజన్‌లోనే అనేది సమాచారం.

# ఎంపిడిఓగా సుబ్బారావు

**ప్రజాశక్తి-పిసిపల్లి**

పెదచెర్లోపల్లి ఎంపిడిఓగా సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గుడ్లూరు ఎంపిడిఓగా పని చేస్తూ బదిలీపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దారు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# నిధులు మంజూరు

**ప్రజాశక్తి హనుమంతునిపాడు**

మండల పరిధిలోని పెద గొల్లపల్లి గ్రామంలో నున్న శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి గుడి పున్ణ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి రూపాయలు సిజిఎఫ్ గ్రాంట్, 20 లక్షల మ్యాచింగ్ గ్రాంట్‌తో మంజూరు చేసింది. గుడి పున్ణ నిర్మాణ కమిటీకి 11 మంది సభ్యులను నియమించింది.

# ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

జగనన్న ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని మొగుళ్లపల్లి సర్పంచి కర్నాటి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మొగుళ్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, వెంకటాద్రి పాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్, హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సర్టిఫికెట్ పోయినది**

ప్రకాశంజిల్లా పెద్దదోర్నాల మండలంలోని ఐనముక్కల గ్రామానికి చెందిన చిట్యాల శ్రీలక్ష్మి తండ్రి నరిసిరెడ్డి అను నేను 2024 ఫిబ్రవరి 27వ తేదిన ఐనముక్కల నుంచి పెద్దదోర్నాల ఆటోలో వెళుతుండగా బ్యాగ్ జారి క్రింద పడి పోయింది. ఎంత వెతికినా కనిపించలేదు. అందులో యుయు 327557 సీరియల్ నెంబర్‌గల పదోతరగతి ఒరిజినల్ మార్కులలిస్టు ఉంది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
**చిట్యాల శ్రీలక్ష్మి, తండ్రి నరిసిరెడ్డి**
**ఐనముక్కల గ్రామం**
**పెద్దదోర్నాల మండలం**
**ప్రకాశం జిల్లా**
**సెల్ : 8639647506**

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**ఇ.పి. నెం. 39/2023**
**ఇన్ ఓ.యస్. నెం. 143/2020**

బిట్వీన్ :
గోగినేని సాంబశివరావు ...డిహెచ్ఆర్
మరియు
వంకమామిడి బాల నరేంద్ర .... జెడిఆర్
**టు**
**జెడిఆర్** :వంకమామిడి బాల నరేంద్ర, తండ్రి పార్ధసారధి, వరహాపురం గ్రామం, వేమూరు మండలం, బాపట్లజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై ఇ.పి.లో ఆర్డర్ 21 రూరల్ 54 సి.పి.సి. నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ దావాను ది. 14-3-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ, శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఇ.పి.ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 14-03-2024

**వెలినేని రాఘవయ్య,**
**అనంతగిరి నాగ విజయకుమార్,**
**పోకల లత,**
**డిహెచ్ఆర్ తరఫు అడ్వకేట్స్,**
**తెనాలి, గుంటూరుజిల్లా.**

# 'అన్నా'ను గెలిపించాలని ప్రచారం

**పొదిలి :** వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేసుకుందామని వైసిపి తెలిపారు. మండల పరిధిలోని ఆముదాలపలి, తలమల్ల, గోగినేని వారి పాలెం, ఉప్పలపాడు, ఏలూరు, అక్కచెరువు, తుమ్మగుంట, సూదనగుంట, ఈగలపాడు, పాములపాడు, కుంచేపల్లి గ్రామాల్లో అన్నా గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకా వెంకట రెడ్డి, సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, కసిరెడ్డి వెంకట రమణారెడ్డి,సంజీవ రెడ్డి, జి.శ్రీను పాల్గొన్నారు.

**In The Court of Principal Senior Civil Judge at: Bapatla.**
**O.S.NO:1/2022.**

Between:
Kommineni Venkata Surya Narayana, S/o late Hanumentha Rao, R/o Kankatapalem Village, Bapatla Mandal and District
..........plaintiff/petitioner.
And
R1,D1. Kommineni Devendra kumar S/o Late Hanumantha Rao H/o Kankakatapalem village, Bapatla mandal, District. R2,D2. Kommineni Sasi kumar S/o Late HanumanthaRao, R/o Kankatapalem village. Bapatla Mandel, and District.
R3,D3. Kemmineni Aparna W/o Sasikumar R/o Kankatapalem villege, Bapatla Mandal and District.
R4, D4. Union Bank. of India. (Previously Corporation) Represented Branch manager. Kankatapalem village. Bapatla mandal, and District
....Defendents/ Respondents.

పై నెంబరు దావా నందు 1 వారుఅయిన మీరు ప్రతి వాదివై ఉన్నారు. శ్రీ పై న తెలిపిన కోర్టు వారి ద్వారా దావా సమను లు శ్రీ కోర్టు వారి ద్వారా రిజిస్టరు పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములలో వాపసు పంపినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు తెలియజేయునది. పై నెంబర్ దావాలో మీ హాజరు నిమిత్తం 2024 మార్చి 11వ తేదీకి వాయిదా ఉన్నది. కావున మీరు (1వప్రతివాదిపై) పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల మనవి చేసుకోగలరు. అట్లు లేనియెడల ఇందు విషయమై మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

**// కోర్టు వారి ఉత్తర్వులతో //**
**వాయిదా తేది : 11-3-2024..**

ఇట్లు
**నల్లమోతు సుబ్బారావు,**
**అడ్వకేట్, బాపట్ల**
**సెల్: 9866331763**

**In The Court of Principal Senior Civil Judge at: Bapatla.**
**I.A.No: 30/22.**
**O.S.No:1/2022.**

Between:
Kommineni Venkata Surya Narayana, S/o late Hanumentha Rao, R/o Kankatapalem Village, Bapatla Mandal and District
..........plaintiff/petitioner.
And
R1,D1. Kommineni Devendra kumar S/o Late Hanumantha Rao H/o Kankakatapalem village, Bapatla mandal, District. R2,D2. Kommineni Sasi kumar S/o Late HanumanthaRao, R/o Kankatapalem village. Bapatla Mandel, and District.
R3,D3.Kemmineni Aparna W/o Sasikumar R/o Kankatapalem villege, Bapatla Mandal and District.
R4, D4. Union Bank. of India. (Previously Corporation) Represented Branch manager. Kankatapalem village. Bapatla mandal, and District
....Defendents/ Respondents.

పైనెంబరు దావా నందు 1 వారు అయిన మీరు ప్రతి వాదివై ఉన్నారు. పై న తెలిపిన శ్రీ కోర్టు వారి ద్వారా దావా సమను Order 26, rule 9 సమను శ్రీ కోర్టు వారి ద్వారా రిజిస్టరు పోస్టు ద్వారా మీకు ఎన్ని పర్యాయములు పంపినను మీరు స్వతహాగా తీసుకోనందున అనేక కారణములలో వాపసు పంపినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయునది. పై నెంబర్ దావాలో మీ హాజరు నిమిత్తం 2024 మార్చి 11 వ తేదీకి వాయిదా ఉన్నది. కావున మీరు (1వ ప్రతివాదిపై) పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల మనవి చేసుకోగలరు. అట్లు లేనియెడల ఇందు విషయమై మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

**// కోర్టు వారి ఉత్తర్వులతో //**
**వాయిదా తేది : 11-3-2024..**

ఇట్లు
**నల్లమోతు సుబ్బారావు,**
**అడ్వకేట్, బాపట్ల**
**సెల్: 9866331763**

**శ్రీ త్రివిక్రమ మరియు అగస్థేశ్వరస్వామి వారి దేవస్థానము**
**చెరుకూరు (గ్రా),పర్చూరు (మం), బాపట్ల జిల్లా**

**ఇ- ప్రొక్యూర్ మెంట్ టెండరు ప్రకటన**

చెరుకూరు (గ్రా), పర్చూరు (మం), బాపట్ల జిల్లా శ్రీ త్రివిక్రమ మరియు అగస్థేశ్వరస్వామి వారి దేవస్థానముల అభివృద్ధి పనుల కొరకు టెండర్లు ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.

సంప్ర- కార్యనిర్వహణాధికారి
శ్రీ త్రివిక్రమ మరియు అగస్థే శ్వరస్వామి వారి దేవస్థానము
చెరుకురు(గ్రామం), పర్చూరు(మం) బాపట్ల జిల్లా.

**టెండరు ప్రకటన**

ప్రకాశంజిల్లా, టంగుటూరు మండలం, కందులూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈ క్రింద తెలిపిన పనికి 5వ తరగతి రిజస్టరు సివిల్ కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి తేది : 02-03-2024 ఉదయం 10గంటల నుండి తేది :06-03-2024 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు తేది : 07-03-2024 ఉదయం 10 గంటల నుండి అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు ఇవ్వబడును. టెండరు దరఖాస్తు తో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని నగదు చెల్లించిన రసీదు గాని జతపరచవలెను. సీల్డు కవర్లు తేది 11-03-2024 ఉదయం 11-00 గంటల వరకు పై దేవస్థానం వద్ద స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు శ్రీయుత జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మాదాయ శాఖ ఒంగోలు వారి కార్యాలయం నందు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

| వ.నెం | పని పేరు | అంచనా విలువ | టెండర్ ధరావత్తు | టెండర్ షెడ్యూల్ ఖరీదు | పని పూర్తి చేయు కాలము |
|---|---|---|---|---|---|
| 1. | దేవాలయమునకు రంగులు వేయుట | Rs.2,50,000/- | Rs. 2500/- | Rs. 500/- | 60 రోజులు |

గమనిక :- ఏ కారణము తెలుపకనే టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు.

ఇట్లు
**ఆళ్ళ సాంబశివరావు**
**కార్యనిర్వహణాధికారి**
**శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం**
**కందులూరు గ్రామం, టంగుటూరు మండలం,**
**ప్రకాశం జిల్లా**

## 'నాడు-నేడు' పనులు పరిశీలన

**ప్రజాశక్తి-సిఎస్‌పురం**

మండల పరిధిలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు–నేడు పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరుగుదొడ్ల పనులను పూర్తి చేసి ఉపయోగంలో తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల స్టేజి ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరపతయ్య, జెఇ ప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాగునీటి బోర్లు ఏర్పాటు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

వేసవి సమీపించడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా పెద్ద దోర్నాల బీసీ కాలనీ, అంబటి వీరారెడ్డి బజార్, ఇండియన్ పెట్రోల్ పంపు సమీపంలోని ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని పెద్ద దోర్నాల సర్పంచి చిత్తూరు హారిక, ఉప సర్పంచి రసూల్, పెద్ద దోర్నాల సొసైటీ చైర్మన్ వెన్న కాశిరెడ్డి దష్టికి తీసుకెళ్లారు. వైసిపి నాయకులు వైసిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ దష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన చంద్రశేఖర్ రూ.1,50,000 సొంత నిధులు వెచ్చించి ఇండియన్ పెట్రోల్ పంపు వెనుక వైపు వద్ద బోరు వేయించారు. అదే విధంగా మరో రూ. 2 లక్షలు వెచ్చించి వెలుగొండ ప్రాజెక్టు అతిథి గృహం వద్ద బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంట వెంకటరమణారెడ్డి, సొసైటీ చైర్మన్ వెన్న కాశిరెడ్డి, ఉప సర్పంచి రసూల్, ఈదుల పేరారెడ్డి, షేక్ ఇస్మాయిల్ తదితరలు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రంలో పరిశీలన

**ప్రజాశక్తి-పొదిలి**

రైతుల పండించిన కందులను మార్కెట్ ధరకే కొనుగోలు చేస్తున్నట్లు ఎఒ ఎస్‌కె. జైనులాబ్దిన్ తెలిపారు. మండల పరిధిలోని పాములపాడు ఆర్‌బికె వద్ద ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మండలంలోని 12 ఆర్‌బికెల పరిధిలో కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. బుధ, గురువారాల్లో 190 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మధ్యవర్తుల, దళారుల మాటలకు మోసపోకుండా రైతులు తాము పండించిన కందులను రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వానికి విక్రయించాలన్నారు.

## సెటిల్‌మెంట్ భూములుగా మార్చాలి

**ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్**

ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం అసైన్మెంట్ భూములను సెటిల్మెంట్‌గా మార్చాలని సిపిఐ మండల కార్యదర్శి పెదమస్తాన్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ జీవో ప్రకారం 20 సంవత్సరాలకు ముందు డి పట్టా పొందిన భూములను సెటిల్మెంట్ భూములుగా మార్చాల్సి ఉందన్నారు. మండలంలోని నల్లమడుగుల గ్రామంలో 50 శాతం భూములను మాత్రమే సెటిల్మెంట్ భూములుగా మార్చేందుకు అవకాశం కల్పిస్తూ లబ్ధిదారుల జాబితా ప్రకటించినట్లు తెలతిపారు. దీంతో మిగిలిన లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రెండో జాబితా వస్తుందంటూ మండల రెవెన్యూ అధికారులు చెబుతున్నారని అది ఎంతవరకూ నిజమో తెలియక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి 20 సంవత్సరాలు పూర్తయిన అసైన్మెంట్ భూములు అన్నింటిని సెటిల్మెంట్‌గా మార్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**ప్రజాశక్తి-మార్కాపురం**

ఆర్‌టిసిలో ప్రయాణం సురక్షితమని. ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని మార్కాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్ నరసింహులు తెలిపారు. ఆర్‌టిసిలో ప్రయాణికులను ఆకర్షించేందుకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. మార్కాపురం డిపో పరిధిలోని పెద్దదోర్నాల, గుండంచెర్ల, పుల్లలచెరువు వయా ఉమ్మడివరం రూట్లలో ఏర్పాటు చేసిన గిఫ్ట్‌బాక్సుల్లోని టిక్కెట్లకు లక్కీడీప్ తీశారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

# బడ్జెట్‌తో కార్మికులకు ప్రయోజనం లేదు : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**ప్రజాశక్తి-టంగుటూరు**

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తో ఉద్యోగ, కార్మిక, నిరుపేదలకు ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు ధ్వజమెత్తారు. స్థానిక కొండపి రోడ్డులోని యుటిఎఫ్ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లు పేదలపై భారాలు అనే అంశంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లను పెంచి పోషిస్తూ పేదలను ఇంకా నిరుపేదలుగా మార్చే విధానాలను ప్రవేశపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషలిజం కోసం రష్యాలో లెనిన్ తన జీవితాన్నే త్యాగం చేశారని కొనియాడారు. తొలుత సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తవనం చెంచయ్య, సిపిఎం జిల్లా ప్రథమ కార్యదర్శి పమిడి కోటయ్య చిత్రపటాలకు సిఐటియు నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. కొండారెడ్డి, టంగుటూరి రాము, సిఐటియు నాయకులు వేశపోగు మోజెస్, జి వందనం, కె.విజయ, జి.అంకయ్య, పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చల్లా శ్రీనివాస్ సేవలు అభినందనీయం

శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న డాక్టర్ బి జవహర్

**ప్రజాశక్తి-చీమకుర్తి**

యుటిఎఫ్ జిల్లా నాయకులు చల్లా శ్రీనివాస్ విద్యాభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. చల్లాశ్రీనివాస్ ఉద్యోగ విమరణ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి. జవహర్ మాట్లాడుతూ చల్లా శ్రీనివాస్ గత 40 ఏళ్ళుగా చీమకుర్తి ప్రాంతంలోని పలు పాఠశాల పనిచేసినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. చీమకుర్తి సిఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. చల్లా శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. అనంతరం చల్లా శ్రీనివాస్ పద్మావతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి డిజ వీరాంజనేయులు, .టిడిపి బాపట్ల నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మన్నం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి, ఎంఇఒలు వెంకటేశ్వర్లు, శివాజీ, మున్సిపల్ మాజీ చైర్మన్లు కె. రాఘవరావు,చల్లా అంకులు, టిడిపి నాయకులు గొట్టిపాటి రాఘవరావు,కందిమళ్ళ గంగాధరరావు, పూనాటి వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. అక్బర్, చలువాది శ్రీను, ఎస్‌టియు నాయకుడు డి.నాగయ్య, విద్యుత్ ఏడీ చల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సులతో ప్రయోజనం : ఎపిపి

**మార్కాపురం :** రోజు రోజుకూ పెరుగుతున్న క్రిమినల్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేందుకు నూతన క్రిమినల్ చట్టాలపై 'సెంట్రల్ డిటెక్టివ్ సంస్థ' నిర్వహించిన అవగాహన సదస్సులు ప్రయోజనం కలిగిస్తాయని మార్కాపురం ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) ఆర్.బాలునాయక్ పేర్కొన్నారు. నూతన క్రిమినల్ చట్టాలపై సెంట్రల్ డిటెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అవగాహన సదస్సు ఫిబ్రవరి 26న ప్రారంభమై మార్చి 1న గురువారంతో ముగిసింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, ఒరిస్సా, పాండిచ్చేరి, కేరళ తదితర రాష్ట్రాల నుంచి ఐపిఎస్ అధికారులు, డిఎస్‌పిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సమ్మిహిత, భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ నాగరికత సురక్ష సమ్మిహిత తదితర నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సులో ప్రతిభను కనబర్చిన మార్కాపురం ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలునాయక్ ప్రశంసలు అందుకున్నారు. ఈ మేరకు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ ప్రశంసాపత్రం అందజేశారు.

## కేబుల్ వైర్లు ధ్వంసం

**ప్రజాశక్తి - మార్కాపురం రూరల్**

మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆన్‌లైన్‌కు కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరిస్తున్నారు. దీంతో సర్వర్ మొరాయించడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోతుంది. దీంతో క్రయ విక్రయయాలకు తీవ్ర ఆటంకం ఎదురవుతుంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు సర్వర్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు పలుమార్లు కత్తిరించారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సర్వర్ మురాయిస్తుండడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది పరిశీలించారు. సర్వర్ వైర్లు కత్తిరించి కిందపడ వేసి ఉండటాన్ని గమనించారు. ఈ విషయాన్ని జాయింట్ వన్ సబ్ రిజిస్ట్రార్ నజ్మహల్ హుస్సేన్ దష్టికి సిబ్బందికి తీసుకెళ్లారు. అనంతరం ఈ ఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ నజ్మహల్ హుస్సేన్ మాట్లాడుతూ కొందరు పనిగట్టుకొని మరి తమ కార్యాలయానికి సర్వర్ వచ్చే వైర్లను పాడు చేస్తున్నట్లు తెలిపారు.

## నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఫిబ్రవరి 1 నుంచి నీటి సరఫరా ట్యాంకర్లను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో నీటి సమస్య అధికంగా ఉందని వైసిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెం వచ్చిన ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ మర్ధన్ అలీ చంద్రశేఖర్ నీటి సమస్యపై చర్చించారు. వేసవి నేపథ్యంలో గ్రామాల్ల నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చంద్రవేఖఱ్ తెలిపాడు. అందుకోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలాన్నరు. ఈ సందర్భంగా మర్ధన్ అలీ మాట్లాడుతూ నీటి సమస్య మరీ తీవ్రంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఎన్ని ట్యాంకర్లు అవసరం అవుతాయో వివరాలను తమ శాఖ జెఇలకు అందజేయాలన్నారు. వారి ద్వారా వచ్చిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు తెలియజేసి ట్యాంకర్లకు అనుమతులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీరు ఇంట్లో చోరీకి యత్నం

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

ఓ వాలంటీరు ఇంట్లో చోరీకి దొంగలు విఫలయత్నం చేశారు. అలికిడి కావడంతో అక్కడ నుంచి ఉడాయించారు. ఈ ఘటన మార్టూరు అంబేద్కర్ కాలనీలో శుక్రవారం వేకువ జామున చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... మార్టూరు–4 సచివాలయంలో వాలంటీర్ గా పనిచేస్తున్న రోళ్ల ప్రసాద్ స్థానిక ప్రభుత్వ వైద్యశాల వెనుక వైపు అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఒకటో తేదీని వృద్ధులు, వింతతవులకు పింఛను పంపిణీ చేసేందుకు రూ.70 వేలు, తమ సొంత నగదు రూ.30 కలిపి మొత్తం లక్ష రూపాయలు బీరువాలో భద్రపరిచాడు. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని ఆగంతకులు తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. మరో గదిలోనున్న బీరువా తలుపులు పగులగొట్టి అందులోని వస్తువులను చిందరవందరగా పడేశారు. ఈ నేపథ్యంలో ఇంట్లోని వారు లేచిన అలికిడి అవడంతో దొంగలు అక్కడి నుండి పారిపోయారు. ప్రసాద్ నిద్ర లేసి చూసేసరికి ఇంటి తలుపులు తెరిసి ఉన్నాయి. అనుమానంతో బీరువాను పరిశీలించగా తలుపులు తీసి బట్టలన్నీ చెల్లాచెదురుగా పడవేసి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో డబ్బులు భద్రపరిచిన సీక్రెట్ లాకర్‌లో పరిశీలించారు. అందులో డబ్బులు ఉన్నాయి. దీంతో ఆయన ఊపిరి పీల్చుకున్నాడు. వెంటనే స్థానికులను అప్రమత్తం చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఎఎస్ఐ మహమ్మద్ బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## పొగాకు బ్యారన్లు దగ్ధం

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

క్యూరింగ్ సమయంలో పొగాకు అల్లుడు కర్ర మొద్దు గొట్టంపై పడటంతో మంటలు చెలరేగి రెండు బ్యారెన్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం...వెలిగండ్ల గ్రామానికి చెందిన అనిచెట్టి చౌడయ్య బాపనపల్లి గ్రామంలో బ్యారన్ అద్దెకు తీసుకొని పొగాకు కాల్చుకుంటున్నాడు. పొగాకు క్యూరిగ్ చేస్తున్న సమయంలో కర్ర జారి మొద్దు గొట్టంపై పడటంలో మంటలు చెలరేగాయి. దీంతో బ్యారెన్‌లోని పొగాకు పూర్తిగా కాలిపోయింది. మంటలు అంటుకోవడంతో ప్రక్కనే ఉన్న మరొక బ్యారన్ కూడా దగ్ధమైంది. స్థానికులు అందించిన సమాచారంతో కనిగిరి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 8 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

## యువకుడు మృతి

**ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్**

గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఇంకొల్లు–ఒంగోలు రహదారిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రం మధ్యపూరు జిల్లా సల్మా తుళ్ళి గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ (25) ఇంకొల్లు ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీల్లోని ఏసీ రిపేరు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అందులో భాగంగా బైకుపై ఓ కోల్ట్ స్టోరేజీ వద్దకు వెళ్తున్నాడు. అప్పేరు వాగు వంతెన వద్దకు వచ్చే సరికి గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఇంకొల్లు సర్కిల్ సిఐ శ్రీనివాసరావు పరిశీలించారు. మతదేహం పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాశక్తి-పొదిలి**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన షావుద్దిన్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్షరూపాయలు మంజూరయ్యాయి. మృతుడి తండ్రి ఖాదర్‌బాషాకు వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు లక్ష రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌జీవన్ మిషన్ నిధులతో రక్షిత తాగునీరు

◆ రూ.8 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ◆ గ్రామాల్లో తాగునీటి కోసం పైపు లైన్ నిర్మాణం

**ప్రజాశక్తి - రేపల్లె**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో తాగునీటి పథకాలను అందిస్తున్నట్లు ఎంపి మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండలంలోని గంగిడిపాలెం పంచాయతీ మృత్యుంజయ వారిపాలెం గ్రామంలో రూ.8కోట్ల జల్‌జీవన్ మిషన్ నిధులతో 32గ్రామాలకు పైపు లైన్ నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ఆశయంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబానికి రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అన్నారు. తాగునీరు అందించి ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల్లో ప్రణాళిక రూపకల్పన, అమలుకు ప్రజలను, కమ్యూనిటీలను భాగస్వాములు చేయాలని అన్నారు. ప్లంబింగ్, విద్యుదీకరణ, నీటి నాణ్యత యాజమాన్యం, నీటి శుద్ధీకరణ, నిర్మాణం, నిర్వహణలకు అవసరమైన నైపుణ్యాలను కలిగిన మానవ వనరులను మెరుగుపర్చాలని అన్నారు. వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను సకాలంలో అధిగమించడానికి కృషి చేయాలని అన్నారు. సురక్షిత మంచినీటి కొళాయిలను సామాజిక భవనాలకు, పాఠశాలలకు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలకు, ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం కింద నీటి సంరక్షణ పనులు చేపట్టి ఉపాధి కూలీలకు పనిదినాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రూరల్ అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎంపి మోపిదేవి, డాక్టర్ గణేష్

హెచ్‌ఎం సమతను అభినందిస్తున్న వలేటి కృష్ణయ్య

## హెచ్‌ఎంగా సమత బాధ్యతలు

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

మండంలోని గంగవరం శ్రీ వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా నార్నె సమత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పాఠశాల ఛైర్మన్ వలేటి కృష్ణయ్య, వ్యవస్థాపక కుటుంబీకులు వలేటి ఆంజనేయులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసేందుకు సహ ఉపాధ్యాయుల సహకారంతో పాటు గ్రామస్తులు, తల్లిదండ్రుల సహకారంతో కృషి చేస్తామని సమత హామీ ఇచ్చారు.

బలరాంకు పుష్ప గుచ్ఛం అందిస్తున్న డిఎస్పీ ప్రసాద్

## బలరాంను కలిసిన డీఎస్పీ ప్రసాదరావు

**ప్రజాశక్తి - చీరాల**

నూతనంగా బాధ్యతలు తీసుకున్న డిఎస్‌పి బి ప్రసాదరావు తాజా మాజీ ఎంఎల్‌ఎ కరణం బలరామకృష్ణ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలని, ప్రజల మన్నలను పొందాలని సూచించారు. వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబును ఒంగోలులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణాన్ని కొనసాగిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు.

దుప్పట్లు, వీల్‌ఛైర్ బహుకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

## దుప్పట్లు, వీల్ ఛైర్ బహూకరణ

**ప్రజాశక్తి - పర్చూరు**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన దుప్పట్లు, వీల్ ఛైర్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి డయాలసిస్ యూనిట్ అవసరమైతే రోటరీ నుండి సమకూర్చగలమని తెలిపారు.కొల్లా శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆదరణ పొందుతూ సేవలు అందచేస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ పి అరుణకుమార్ మాట్లాడుతూ రోగులకు దిండ్లు, దిండు కవర్లు అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జె సౌమ్య, హెడ్ నర్స్ రత్నకుమారి, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, పాబోలు ఉదయ భాస్కర్, కోట శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, పోలిశెట్టి చంద్రం పాల్గొన్నారు.

## బూచేపల్లిని కలిసిన ఎస్ఐ

**ప్రజాశక్తి - దర్శి**

నియోజకవర్గంలోని ముండ్లమూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వై నాగరాజు శుక్రవారం వైసిపి ఇన్‌ఛార్జీ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేశారు.

బూచేపల్లితో ఎస్ఐ నాగరాజు

# బాలల హక్కుల పరిరక్షణకు కృషి

కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలాకు చేరుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. స్థానిక ఎఎంసి ఆవరణలో పర్చూరు, సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓలు గాదె సుభద్ర, దివి సుధా ఆధ్వర్యంలో బేటి బచాఓ, బేటి పడాఓ కార్యక్రమం క్రింద బాలల హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులు, బాల్య వివాహాల నిషేధం చట్టం 2006, జీఓ ఎంఎస్ నెంబర్ 31, 39పై అధికారులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడి, వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. ఫోక్సో చట్టం ప్రకారం 14ఏళ్లలోపు మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న మేజర్ వరుడికి 20ఏళ్లు, 16 నుండి 18ఏళ్లలోపు మైనర్ బాలికలను పెండ్లి చేసుకున్న వరుడుకి 10ఏళ్లు కఠినకారాగార శిక్ష విధించనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా గ్రామాల్లో సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, అధికారులు కృషి చేయాలని అన్నారు. బాలలు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు బాల్య వివాహాల ద్వారా కోల్పోతారని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణలో రాజీలేని సేవలే లక్ష్యంగా కమిషన్ పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎస్ వి రాజశేఖరరెడ్డి, ఎంపిపి భూక్యా శాంతి భాయ్, ఎంఈఓ వస్రాం నాయక్, గుంటుపల్లి వైద్యాధికారి డాక్టర్ రమీజ్, మార్టూరు, బల్లికురవ, యద్దనపూడి ఎపిఎంలు జి రాజారత్నం, బాచిన సురేంద్ర, వెంకట్రావు, ఎంవి ఫౌండేషన్ హరిహరరెడ్డి, అంగన్‌వాడి సూపర్ వైజర్లు తలమాల శిరీష, కె పద్మ, చెరుకుపల్లి సుజాత, సలోమి విజయ నిర్మల పాల్గొన్నారు.

పద్మావతిని సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాగళం సభ స్థలం పరిశీలించిన ఆనందబాబు

## 6న ప్రజాగళం సభ

**ప్రజాశక్తి - కొల్లూరు**

మార్చి 6నుంచి చంద్రబాబు ప్రజాగళం పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా టిడిపి, జనసేన సంయుక్తంగా మార్చి 7న మండలంలోని దోనేపూడి గ్రామంలో చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభకు సంబంధించి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గుడి దగ్గర ఉన్న ఖాళీ స్థల ప్రాంగణాన్ని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, పరిశీలించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న తిరుమలశెట్టి

## 7న గిరిజన సమ్మేళనం

**ప్రజాశక్తి - పర్చూరు**

మార్చి 7న నిర్వహించనున్న గిరిజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు షేక్ సంశుద్దిన్, అగ్నిగుండాల కృష్ణ, నల్లబోతుల శీను, మల్ల శీను, ఇండ్ల శ్రీనివాసరావు, వంటినేని ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, చంచమ్మ, బాబు, కోటేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, శోభన్, కట్ట శీను, మల్లికార్జునరావు, జీవన్ పాల్గొన్నారు.

# అశోక్‌బాబు విస్తృత ప్రచారం

**ప్రజాశక్తి - వేమూరు**

ఎన్నికలు సమీపిస్తుండటంతో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటూ ప్రజలకు దగ్గరవుతున్నారు. ఈపాటికే ఇక్కడ పని చేసిన ఎంఎల్‌ఎ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పట్ల వ్యతిరేకంగా ఉన్న స్థానిక నాయకుల వివరాలు తెలుసుకొని స్వయంగా ఇంటికి వెళ్లి వారిని కలిసి మాట్లాడుతున్నారు. వారి వ్యతిరేకతను పరీక్షించి సమన్వయం చేసుకుంటూ తనకు అనుకూలంగా మలుచుకుంటూ ఎన్నికల్లో పనిచేసే విధంగా సిద్ధం చేసుకుంటున్నారు. అసంతృప్త నేతల వద్దకు వెళ్లి బుజ్జగిస్తున్నారు. తన వైపు తిప్పుకుంటున్నారు. గ్రామస్థాయిలో దళితవాడలు, గిరిజన ప్రాంతాలు, బీసీ వర్గాలు ఉన్న ప్రాంతాలకు వెళ్లి రచ్చబండ నిర్వహిస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు వారితో మమేకం అవుతున్నారు. వారిని వైసిపి వైపు సిద్ధం చేసుకోవడంలో ముందున్నారు. ఆయన సతీమణి లక్ష్మీ కూడా గ్రామస్థాయిలో పార్టీలకు అతీతంగా మహిళలను కలిసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేసే విధంగా సమన్వయం చేసుకుంటున్నారు. వైసిపి సోషల్ మీడియా సిబ్బంది చేస్తున్న కృషి చేస్తుంది.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అశోక్ బాబు

# పేదల సంక్షేమమే టిడిపి లక్ష్యం

**ప్రజాశక్తి - చీరాల**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి సూపర్ సిక్స్ మేనిఫెస్టో తీసుకువచ్చిందని టిడిపి ఇన్చార్జి కొండయ్య అన్నారు. పట్టణంలోని 4, 5, 6, 7వార్డుల్లో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో వివరించారు. పథకాల మేనిఫెస్టో క్యాలెండర్‌ను ఇంటింటికి అందజేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుం దని, టిడిపికి మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమ ంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, హరిప్రసాద్, డేటా నాగేశ్వరరావు, మంగపతి, వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన రజిని, ఉసిరిపాటి సురేష్, శ్రీనివాస్ తేజ, గంజి పురుషోత్తం పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న కొండయ్య

జగనన్న సురక్ష ప్రారంభిస్తున్న మారం ఇంద్రసేనారెడ్డి

## 'సురక్ష'ను ఉపయోగించుకోవాలి

**ప్రజాశక్తి - దర్శి**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తాళ్లూరు మండలం విఠలాపురం సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష–2ను శుక్రవారం ప్రారంభించారు. పీహెచ్‌సీ డాక్టర్ మస్తాన్‌బి ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ధర్నా

**ప్రజాశక్తి-పిసిపల్లి**

పెదచెర్లోపల్లి మండలం పెద్దఇర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని కోదండరామపురం, మెట్లవారిపాలెం గ్రామంలో దళితుల భూములను అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 1994లో భూమిలేని 22 మంది దళితులకు ప్రభుత్వం భూములు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి ఒక్కొక్కరికీ రెండు ఎకరాలు చొప్పున ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ భూమిని 1994లో రిజిస్ట్రార్ తాకట్టు పెట్టుకుని ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరు రూ.8.400 చొప్పున రుణం తీసుకున్నట్లు తెలిపారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రుణాలు రద్దు చేసినట్లు తెలిపారు.

వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

అందులో భాగంగా భాగంగా వీరు అప్పులు రద్దు అయ్యాయన్నారు. అయితే 2023 వరకూ ప్రభుత్వం దగ్గర వీరి భూమి హక్కులు ఉన్నాయన్నారు. అయితే 2010లో ఎలా రిజిస్ట్రేషన్ జరిగిందని ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కై భూములు కాజేసినట్లు తెలిపారు. దళితుల భూములు కాజేసిన వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి దళితులకు హక్కు కల్పించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దళితులకు ఇచ్చిన పట్టా భూముల్లో అక్రమదారులు జామాయిల్ చెట్లు సాగుచేసినట్లు తెలిపారు. తమ భూముల్లోని జామాయిల్ చెట్లను తొలగించేందుకు వెళ్లిన 22 మందిపై అక్రమంగా కేసు పెట్టడం అన్యాయమన్నారు. దళితులపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మహేష్, ఎర్రగుంట్ల పెద్దబాలయ్య, ఎర్రగుంట్ల చిన్నబాలయ్య, నారాయణ, మార్కండేయులు, రాగి మాల్యాద్రి, కనపర్తి లక్ష్మమ్మ, వలేటి మాలకొండమ్మ, బాధిత రైతులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహశీల్దారుకు వినతి

**సిఎస్ పురంరూరల్ :** అక్రమ పట్టాలను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని మండల పరిధిలోని గుంతచెన్నంపల్లి గ్రామానికి చెందిన రైతులు కోరారు. డిప్యూటీ తహశీల్దారును పలువురు రైతులు శుక్రవారం కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గుంత చెన్నంపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 234 లో తమ ఆధీనంలోని భూములకు తిరుపతి ప్రాంతానికి చెందిన తగిలి చిట్టిబాబు అనే వ్యక్తి అక్రమంగా పట్టాలు పొందినట్లు తెలిపారు. ఈ పాటికే ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులను భూముల్లోంచి బయటకు వెళ్లాలని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. అక్రమ పట్టాలు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. తిరుమలయ్య, తిరుపాలమ్మ, గిరిబాబు పాల్గొన్నారు.

## వ్య.కా.సం సభ్యత్వ నమోదు

**పిసిపల్లి :** మండల పరిధిలోని పిసిపల్లి, విజయనగర్ కాలనీల్లో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదును శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం చట్టం వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిపిఎం పార్లమెంట్ సభ్యులు చేసిన కృషి ఫలితంగా వచ్చిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని మొదట పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించినట్లు తెలిపారు. సంఘం బలోపేతానికి అందరూ సభ్యులుగా చేరాలని, చేర్పించాలన్నారు. ఈ సందర్భంగా గుంటగాని మరియమ్మ, గుంటగాని గురవయ్య, గుంటగాని బెంజిమెన్, కుమారి, నాగమ్మ సభ్యులుగా చేరారు.

## కలిసికట్టుగా వైసిపి విజయానికి కృషి

**సిఎస్‌పురం :** వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించు కుందామని హనుమంతునిపాడు జడ్‌పిటి, వైసిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో, కనిగిరి కొండపై వైసిపి జండాను రెపరెపలాడేలాగా కృషి చేద్దామన్నారు. ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మండలంలో పార్టీ పరిస్థితి గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు షేక్ బుజ్జి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దేవరాజు, వీరాంజనేయులు, నాగేంద్ర, చిరంజీవి, రామ సుబ్బయ్య, పి. సుబ్బరామయ్య, షేక్ గౌస్, కష్ణయ్య, పాల్గొన్నారు.

## నేడు ప్రవీణ్‌ప్రకాష్ పర్యటన

**చీమకుర్తి :** రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ శనివారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంఇఒలు వెంకటేశ్వర్లు, శివాజీ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సిలో ప్రధానోపాధ్యాయులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి ప్రవీణ్ ప్రకాష్ పర్యటన విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

**జిల్లా పంచాయతీ అధికారి జివి.నారాయణరెడ్డి**

**ప్రజాశక్తి -కనిగిరి**

ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని డిపిఒ జివి. నారాయణరెడ్డి తెలిపారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని పంచాయతీల్లో నిర్వహిస్తున్న పలు అభివద్ధి కార్యక్రమాల పురోగతి పై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి ఆయువుపట్టు అయినటువంటి ఇంటి పన్నులునూరు శాతం వసూలు చేయాలన్నారు. అందు కోసం పంచాయతీ కార్యదర్శులు ప్రణాళికలు వేసుకొని వేగవంతంగా వసూలు చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలను చూడ చక్కని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు , గ్రామాలలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్‌లో ఎస్‌ఎంఎలు రైజ్ చేసిన పారిశుధ్య ఫిర్యాదులు వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.15 ఆర్థిక సంఘం సప్లమెంటరి యాక్షన్ ప్లాన్ 2022-23 మరియు 2023-24 ఫైనాన్సియల్ సంవత్సరాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు.జగనన్న శాశ్వత స్థల హక్కు - పేదలందరికీ ఇల్లు పథకం ప్లాట్స్ రిజిస్ట్రేషన్ల వేగవంతం చేయాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై నిషేధంలో భాగంగా అన్ని గ్రామాలలో దుకాణదారులు, పండ్ల వ్యాపారుల దుకాణాలు వద్ద తనిఖీ నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగిస్తున్న వారిని గుర్తించి వారికి జరిమానా విధించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపిఒ నారాయణరెడ్డి

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్**

నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. డిప్యూటీ తహశీల్దార్ సలోమిని శుక్రవారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బికెవి గ్రీన్ ఫీల్డ్, మైదుకూరు, రామాయపట్నం జాతీయ హైవే రహదారుల నిర్మాణంలో మండలంలోని అనేక మంది రైతులు భూములు కోల్పోతున్నారని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించకుండానే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. నష్టపరిహారం అందించాలని కోరిన రైతులను బెదిరిస్తున్నారన్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

# ఫిర్యాదులపై డిఎల్‌పిఒ విచారణ

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టింది. అయితే ఉప్పుగుండూరు సచివాలయ సిబ్బంది, కార్యదర్శికి మధ్య కొంతకాలంగా సఖ్యత లేదు. దీంతో సిబ్బంది కార్యదర్శి ప్రవర్తనపై జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ , డిపిఒ నారాయణ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి వారి ఆదేశాల మేరకు శుక్రవారం డిఎల్‌డిఒ ఉషారాణి శుక్రవారం విచారణ చేపట్టారు సిబ్బంది, కార్యదర్శిని విడివిడిగా విచారించారు. ఈ సందర్భంగా సచివాయల సిబ్బంది మాట్లాడుతూ విధుల నిర్వహణలో కార్యదర్శి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఓ యువకుడికి 21-9-2023న వివాహమైనట్లు తెలిపారు. ఆయువకుడు మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం అర్జీ దాఖలు చేసినట్లు తెలిపారు. ఆ అర్జీ ప్రకారం వివాహం నాటికి మైనారిటీ తీరలేదని తెలిపారు. దీంతో 2-11-2023 వివాహ మైనట్లుగా కార్యదర్శి రికార్డుల్లో మార్చి సరిఫికెట్ మంజూరు చేసినట్లు తెలిపారు. జీతాల విషయంలో జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్యలపై లిఖిత పూర్వకంగా డిల్‌పిఒ అర్జీ స్వీకరించారు. పంచాయతీ సిబ్బంది సమస్యల గురించి కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని సర్పంచి దేవరకొండ జయమ్మ లిఖిత పూర్వకంగా డిల్‌పిఒకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి హరిబాబు సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడంలేదని సమయ పాలన పాటించడం లేదని తెలిపారు. మ్యారేజ్ సర్టిఫికెట్ పై తన కూడా సంతకం కూడా లేదని పేర్కొన్నారు. నివేదికను డిపిఒకు అందచేస్తానని డిఎల్‌డిఒ తెలిపారు.

విచారణ జరుపుతున్న డిఎల్‌పిఒ ఉషారాణి

## పెన్షన్ల పంపిణీ పరిశీలన

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

మండల పరిధిలోని శానంపూడి గ్రామపంచాయతీలో వృద్ధులు, వింతతువులకు శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీని జిల్లా సహాయ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బివి.వరప్రసాద్ పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ అభివద్ధి అధికారి టి.నగేష్‌కుమారి గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బల్లికుర బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## 378 మందికి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-పిసిపల్లి**

మండల పరిధిలోని చింతగుంపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 375 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు స్థానిక ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉండేలా మంజుల తెలిపారు. 17 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలకు సిఫార్సు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష్ కిరణ్, హెల్త్ విజిటర్ రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

**శింగరాయకొండ :** భావ్యం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ భావ్యం రామకష్ణ జన్మదిన వేడుకలు శుక్రవారం పాతశింగరాయకొండ పంచాయతీ పరిధిలో తాతయ్య కాలనీ గిరిజన పాఠశాల చిన్నారుల మధ్య శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు, వద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శింగరాయకొండ భావ్యం స్కూల్ ప్రిన్సిపల్ జయ కష్ణ మాట్లాడుతూ భావ్యం రామకష్ణ రాష్ట్ర వ్యాప్తంగా భావ్యం విద్యా సంస్థలను స్థాపించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం స్వర్ణలత, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆలా రామకష్ణ, హరినాద్, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : బిఎన్

**మద్దిపాడు :** టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్.విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు ,ఆదాక స్వాములు ,యూనిట్ ఇన్‌ఛార్జి కాకర్ల విజయ్, టిడిపి గ్రామ అధ్యక్షుడు మొనపాటి సుబ్బారావు ,మండల ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగయ్య ,క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవకట్టుని ప్రసాద రావు ,మొనపాటి రామకష్ణ ,కసుకుర్తి మధు ,కోటు వెంకటరావు ,కోటు వెంకటేష్ ,కోటు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహ సారథులతో సమావేశం

**యర్రగొండపాలెం :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని వైసిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. యర్రగొండపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 18 నుంచి 35 వరకూ పోలింగ్ కేంద్రాల పోలింగ్ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయ భాస్కర్, జడ్‌పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్ సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ కప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచులు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆ పాఠశాలకు 115 ఏళ్లు

బైటమంజులూరు ప్రాథమికోన్నత పాఠశాల

**ప్రజాశక్తి - పంగులూరు**

"బైట మంజులూరు" చాలా చిన్న గ్రామం. చాలా పేద గ్రామం. ఇక్కడ ఉన్న ప్రజలంతా వ్యవసాయ కూలీలు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లు. అయితే ఈ గ్రామంలోని ప్రజలంతా అక్షరాస్యలే. అందరూ విజ్ఞానవంతులే. ఇక్కడి పెద్దలు గల్లీ నుండి ఢిల్లీ రాజకీయాలు, రష్యా, చైనా, అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ ఇలా అనేక దేశాలకు చెందిన రాజకీయాలను మాట్లాడుతూ ఉంటారు. ఎంతో చైతన్యంగా ఉంటారు. దానికి కారణం స్వాతంత్రానికి ముందే ఇక్కడ పాఠశాల ఏర్పాటు చేసి, ఆ పాఠశాల్లో అందరూ చదువుకోవటమే అందుకు కారణం. సుమారు 30ఏళ్ల క్రితం వరకు శివారు గ్రామంగా ఉన్న బైటమంజులూరు గ్రామంలో స్వాతంత్రానికి ముందు 1908లోనే పాఠశాల ఏర్పాటు చేశారు. చదువు గొప్పతనాన్ని, చదువు ప్రాధాన్యాన్ని, చదువు విలువను గుర్తించిన ఆనాటి గ్రామ వాస్తవ్యుడు చక్రవరం కోటంరాజు గ్రామంలో పాఠశాల ఉంటే ప్రజలంతా చదువుకొని, మంచి భవిష్యత్తును, ఉన్నత స్థాయిని పొందుతారని భావించారు. రెండు ఎకరాల భూమిని పాఠశాలకు దానం చేశాడు. ఆ స్థలంలో గ్రామస్తులంతా కలిసి ఒక చిన్న పూరిపాకను నిర్మించారు. ఆ పూరిపాక పాఠశాల్లో అప్పట్లోనే సుమారు 40మంది విద్యార్థులు చదువుకునేవారు. కాల క్రమంలో ఆ పూరి పాక స్థానంలో మట్టి గోడలతో ఒక ఇంటిని నిర్మించారు. దానిలో పాఠశాల కొనసాగించారు. తరువాత 1972లో పక్కా భవనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల్లో గ్రామ విద్యార్థులతో పాటు భగవాన్ రాజుపాలెం విద్యార్థులు చదువుకునేవారు. తరువాత ప్రాథమికోన్నత పాఠశాలగా మార్పు చేశారు. గత విద్యా సంవత్సరం వరకు ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న ఈ పాఠశాల విద్యార్థుల కొరత కారణంగా ఈ ఏడాది నుండి 5వ తరగతి వరకే ఇక్కడ కొనసాగుతుంది. 115ఏళ్ల కాలంలో వందలాది మంది విద్యార్థులను విద్యావంతులుగా ఆ పాఠశాల మార్చింది. ఉద్యోగాలు, వ్యాపారాల పేరుతో బయట ప్రాంతాలకు వలస వెళ్లి బ్రతుకుతున్నారు. వలస వెళ్లిన వారంతా సంక్రాంతి పండుగకు వస్తుంటారు. గ్రామం మొత్తం కన్నుల పండుగగా పండుగను జరుపుకుంటారు.

**ఘనంగా 115వ వార్షికోత్సవ సంబరాలు**

పాఠశాల 115వ వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. పాఠశాల చరిత్ర, చదువు విలువను గురించి వక్తలు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేఖ, ఉపాధ్యాయులు స్వర్ణ లత, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు చక్రవరం భాస్కరరాజు, విద్యా కమిటీ చైర్మన్ చక్రవరం చిన అంజంరాజు (మంగమ్మగారి మనవడు), చక్రవరం వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచ్ శివరాజు, తోకచిచ్చు రాధా కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కృష్ణార్జునరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

## ఎంఎల్ఎ ఏలూరి పరామర్శ

**ప్రజాశక్తి - యద్దనపూడి**

టిడిపి మండల నాయకులు కనపర్తి నాగేశ్వరరావు తండ్రి శ్రీరామమూర్తి ఇటీవల మృతి చెందారు. నాగేశ్వరరావును స్థానిక ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు శుక్రవారం పరామర్శించారు. కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్ఎ తోపాటు ఆ పార్టీ నాయకులు బాబు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, శ్రీను ఉన్నారు. మాజీమంత్రి వర్యులు గొట్టిపాటి హనుమంతరావు, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ నాయనమ్మ గొట్టిపాటి సుబ్బాయమ్మ ఇటీవల మృతి చెందారు. శుక్రవారం ఆమె చిన్న కుమారుడు గొట్టిపాటి రాంబాబును ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఏలూరి వెంట మాజీ ఉపసర్పంచ్ శ్రీరామమూర్తి, జాగార్లమూడి సుబ్బారావు ఉన్నారు.

సత్యనారాయణను పరామర్శిస్తున్న గొట్టిపాటి రవికుమార్

## ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

**ప్రజాశక్తి - అద్దంకి**

మండలంలోని చెర్వుకొమ్ముపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మలాది నాగేశ్వరరావు ఆయన కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కరి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండటంతో అతనిని పరామర్శించి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామానికి చెందిన దాసరి ప్రసాదు, గోపి అన్నదమ్ములు ఇరువురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, కుంచాల గోపి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**బల్లికురవ రూరల్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పర్యటించారు. రామాంజనేయపురం గ్రామానికి చెందిన దాసరి ప్రసాదు, గోపి అన్నదమ్ములు ఇరువురు ఇటీవల కాకినాడలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను, కుంచాల గోపి ఇటీవల మృతిచెందగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూరేపల్లి గ్రామంలో గుర్రాల వీరరాఘవమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దారు నాగరాజు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ప్రజాశక్తి - యద్దనపూడి**

మండలంలోని పోలూరు ఉన్నత పాఠశాల్లోని 86, 87, శ్యామలవారిపాలెంలోని 90వ పోలింగ్ కేంద్రాలను, పోలూరు పంచాయతీ కార్యాలయాన్ని తహశీల్దారు నాగరాజు శుక్రవారం తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు. మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విఆర్ఒలు, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఒలను ఆదేశించారు. ఎన్నికల పనుల్లో అలసత్వం చూపితే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయన వెంట సెక్టార్ అధికారి గోపి, విఆర్ఒలు పావని, కాలేషా వలి, కార్యదర్శి అశోక్ ఉన్నారు.

# 'కోన'పై ఆరోపణలు చేస్తే సహించం

**ప్రజాశక్తి - కర్లపాలెం**

ఎంఎల్ఎ కోన రఘుపతి, వైసిపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబుపై టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మరాజు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎంపిపి యారం వనజ అన్నారు. దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి విలేకరుల సమావేశంలో శుక్రవారం మాట్లాడారు. దళితుల పక్షపాతిగా ఉన్నతమ నేతలపై నిరాధార ఆరోపణలు చేయటం సమాజసం కాదని అన్నారు. వేగేశన నరేంద్ర క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులు బాగుపడితే చూడలేని పెత్తందారీ పోకడలు తగ్గించుకోకపోతే దళితుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దళితులకు అనేక పదవులు ఇచ్చిన కోన రఘుపతిపై అక్కసుతో ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని అన్నారు. మీ వెంట ఉండేవాళ్లే మిమ్మల్ని నమ్మరని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మందపాటి పరమానంద కుమార్, యాజలి సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, నాయకులు ఇసాక్, కత్తి రాజేష్, సలగల ధర్మేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ యారం వనజ

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్తంగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కోరారు. స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో టిడిపి విస్తృత సమావేశం శుక్రవారం నిర్వహించారు. టిడిపి కన్వీనర్ వాకా శేషుబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. మరో 40 రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఓటర్లు యుద్ధానికి సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో రేపల్లె మాజీ ఎంఎల్ఎ బొమ్మనేని వెంకటసుబ్బయ్య, తునుగుంట్ల సాయిబాబా, జనసేన వేమూరి ఇన్‌ఛార్జి ఊస రాజేష్, వై కరుణ శ్రీనివాసరావు, కనపర్తి సుందర్రావు, బట్టు మల్లికార్జునరవు, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాద్, మాచర్ల నాగరాజు, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జయశీలరావు, కంభం సుధీర్, రాయన ప్రసాదరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాజీ మంత్రి ఆనందబాబు

## ప్రజాసేవకుడిగా మీతోనే వుంటా: నరేంద్రవర్మ

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

టిడిపి, జనసేన సంయుక్తంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా టిడిపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మండలంలోని మహాత్మాజిపురం, కుక్కలవారి పాలెం, దరివాద కొత్త పాలెం గ్రామాల్లో ప్రజలను శుక్రవారం కలిశారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

రబీ పంట నమోదు వివరాల ప్రదర్శన

## ఆర్‌బికెలో గ్రామసభలు

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

ప్రస్తుత రబీ సీజన్లో రైతులు వేసిన పంట వివరాల నమోదు వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. పంట నమోదు చేసిన రైతులకు సామాజిక తనిఖీ క్రింద మార్చి 1 నుండి 3వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంట నమోదు వివరాలు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే 5లోపు ఆర్‌బికెలో సంప్రదించాలని సూచించారు. పంట నమోదు వలన ఏమైనా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నష్టపరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. పంట నమోదు చేసుకున్న రైతులందరూ తమ పరిధిలోని ఆర్‌బికెలో సరిచూసుకోవాలని కోరారు.

మినుము, పెసర పైర్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు అధికారులు

## అపరాల సాగు పరిశీలన

**ప్రజాశక్తి - అమర్తలూరు (చెరుకుపల్లి)**

రబీ సీజన్లో మినుము, పెసర పైరులు ఆశాజనకంగా ఉన్నాయని బాపట్ల డాట్ సీనియర్ శాస్త్రవేత్త ఓబయ్య అన్నారు. మండలంలోని ఇంటూరు, ప్యాపర్రు, కోరుతాడిపర్రు, తురుమెల్ల గ్రామాల్లో అపరాల సాగును శుక్రవారం పరిశీలించారు. బాపట్ల సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎ లక్ష్మీ, ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి తదితరుల బృందం అపరాల సాగును పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. మినుము, పెసర దిగుబడులు ప్రస్తుతం ఆశ జనకంగా ఉన్నాయని అన్నారు. అపరాల సాగుపై పలు రకాలైన తెగుళ్ల వ్యాప్తి జరుగుతుందని తెలిపారు. లేత పైరులపై మరక మచ్చల పురుగు ప్రభావం కనిపిస్తుందని అన్నారు. దీని నివారణకు నోవాల్యురాన్ ఎకరాకు 200మిల్లి లీటర్ల చొప్పున పిచికారి చేయాలని సూచించారు. తామర పురుగు తెగులు కూడా కనిపిస్తుందని, దీని నివారణకు ఫిప్రోనిల్ (రీజెంట్) ఎకరాకు 400 మిల్లీ లీటర్ల చొప్పున లేదా స్పైనో సాడ్ (ట్రేసర్) ఎకరాకు 60 మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఎండల ప్రభావం అధికంగా ఉండడం వలన రైతులందరూ మల్టీకే ఒక కేజీ ఎకరాకు ద్రావణం రూపంలో పికారి చేయాలని అన్నారు. దీనివలన పైరులు ఎండ ప్రభావాన్ని తట్టుకొని అధిక దిగుబడి సాధించేందుకు తోడ్పడతాయని తెలిపారు.

పల్స్ పోలియో అవగాహన ర్యాలీ చేస్తున్న ఆశ వర్కర్లు

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

ఈనెల 3న ఆదివారం జరగనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని వెల్లటూరు, భట్టిప్రోలు పిహెచ్‌సి డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి, డిఎల్ పద్మజ కోరారు. 0నుండి 5ఏళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలని కోరారు. పిహెచ్‌సిల పరిధిలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య సిబ్బంది గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పోలియో చుక్కలు వేయిద్దాం, పోలియో మహమ్మారిని తరిమి వేద్దాం అనే నినాదాలు చేశారు. వెల్లటూరు పిహెచ్‌సి పరిధిలో లంక గ్రామాల్లో ఇటుక పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పోలియో చుక్కలపై డాక్టర్ రామలక్ష్మి అవగాహన కల్పించారు. సుదూర ప్రాంతాల నుండి వలస వచ్చి ఉపాధి కోసం కూలి పనులు చేసుకుంటున్నప్పటికీ తప్పనిసరిగా పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలని చెప్పారు.

# రాక్షస పాలన అంతమే కూటమి లక్ష్యం

**ప్రజాశక్తి - రేపల్లె**

రాష్ట్రంలో అరాచక పాలనను తుదముట్టించేందుకు టిడిపి, జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ కోరారు. ఎంసీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. సైకో పాలనలో రాష్ట్రం 30ఏళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రానున్న 40రోజులపాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. యువతకు, మహిళలకు అద్భుతమైన పథకాల ద్వారా చేయూతను అందించేందుకు

ఎన్టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న సత్యప్రసాద్

ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి, జనసెన బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కూటమి సైనికులు ప్రజల్లోకి వెళ్లి ఎండగట్టాలన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని టిడిపి నినాదమని అన్నారు. అందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తూన్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేశాడని ఆరోపించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు షఉరిటీ, భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. డెల్టా టైగర్ అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, టిడిపి పరిశీలకులు రామస్వామి, టిడిపి రాష్ట్ర నాయకులు మురళీధదరావు, జివి నాగేశ్వరరావు, మేక శివరామకృష్ణ, విచారపు వీరయ్య, సుబ్రమణ్యం, పట్టాభి రామారావు, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, కన్వీనర్ మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

అవార్డులు అందజేస్తున్న మంత్రి నాగార్జున, వెంకాయమ్మ

## నమ్మకం వమ్ము చేయవద్దు

**ప్రజాశక్తి - చీమకుర్తి**

వాలంటీర్లు ఎన్నికల్లో వైసిపి గెలుపుకోసం పనిచేసి, సిఎం జగన్మోహనరెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, జెడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలులో వలెంటీర్లకు వందనం కార్యక్రమంలో శుక్రవారం మాట్లాడారు. ఈ సంధర్భంగా వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులు అందజేశారు. జగనన్న కాలనీలోని లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జి రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

మండలంలోని గంగవరం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన సూరగాని సుబ్బారావు (60) చీపుర్లు అమ్ముకునేందుకు టివిఎస్‌పై వస్తున్నాడు. గంగవరం రోడ్డులో ఎదురుగా వస్తున్న గడ్డి ట్రాక్టర్ ఢీ కొట్టటంతో సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్ధలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుబ్బారావు మృత దేహాన్ని చీరాల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల, సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరిక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

పరీక్షా కేంద్రాల్లో ఎస్పీ వకుల్ జిందాల్ తనిఖీ

పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించ వలసి న నిబంధనలపై సూచనలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకూడదన్నా రు. తగిన ఎస్కార్ట్‌తో ప్రశ్న పత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యా లని ఆదేశించారు. జిల్లాలో 35పరీక్షా కేంద్రాల్లో 20వేల మంది పరీక్షలు రాస్తున్నారన్నారు. ఎస్‌బి ఇన్స్పెక్టర్ వి మల్లికార్జున రావు, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేయాలి

**ప్రజాశక్తి - చీరాల**

అధికారి రామకృష్ణ

ఒత్తిళ్లకు గురికాకుండా నిబద్ధతతో పనిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వై రామ కృష్ణ అన్నారు. ఆర్‌బికె ఫీల్డ్ ఫం క్షన్స్ఫంక్షనరీస్ విఎఎ, విహెచ్‌ఎలకు వ్యవసాయ శాఖ ద్వారా రబీలో అమలవుతున్న పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ పథకాలపట్ల ఆర్‌బికె సిబ్బందికి కూలం కుషంగా దశ నిర్దేశం చేశారు. వ్యవసాయ అధికారులు అందరూ ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోని నిబద్ధతతో ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకువొచ్చిన ఎడల త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు. ఎడిఎ బి ఎఫ్రాయిమ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆర్‌బికె ఛైర్మన్ కావూరి రమణారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

కలెక్టర్ దినేష్ కుమార్‌కి అర్జీ ఇస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉత్తర ప్రదేశ్ రాంపూర్ జిల్లాలో జరిగిన పోలీస్ కాల్పులలో విద్యార్థి సుమేష్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర ఎస్‌సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉద్దండి మల్లికార్జున రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎస్‌సి విభాగ ఛైర్మన్ రాజేష్ లితోదియ, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఛైర్మన్ ఆదేశాల మేరకు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ రాంపూర్ జిల్లా సిలైబార గ్రామ పార్కు వద్ద అంబేద్కర్ విగ్రహం పెట్టే విషయంలో ఘర్షణ చోటు చేసుకుందన్నారు. ఈ గొడవను పోలీసులు అదుపు చేయాల్సిన పరిస్థితుల్లో జరిపిన కాల్పులలో పదో తరగతి పరీక్షలు రాసి ఇంటికి వెళుతున్న సుమేష్ అనే 17ఏళ్ల విద్యార్థి మరణించారన్నారు. పోలీసులు పిల్లవాని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించకుండా, ఎలాంటి సాక్ష్యాలు లేకుండా సమాధి చేశారన్నారు. తక్షణమే యోగి ఆదిత్యనాధ్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, మన్నం ప్రసన్నరాజు, నగర అధ్యక్షుడు తెలగలపూడి బుజ్జి, కొండపి ఎస్‌సి నాయకులు బత్తుల శాంత పాల్ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్లు అందజేత

**ప్రజాశక్తి - అద్దంకి**

ఇటీవల కాలంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వెతికి పట్టుకుని బాధితులకు సీఐ పి కృష్ణయ్య శుక్రవారం అందజేశారు. సుమారు 15రోజుల క్రితం చందలూరు గ్రామానికి చెందిన ముప్పనేని వెంకటేశ్వర్లు, గొర్రెపాడు గ్రామానికి చెందిన జి లక్ష్మి పట్టణంలో ఫోన్లు మిస్ అయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వాటిని పట్టుకొని బాదితులకు అందించారు. ఈ పనిలో సహకరించిన కానిస్టేబుల్ ఉయ్యాల బ్రహ్మయ్యను అభినందించారు.

## సుబ్బరామిరెడ్డికి ఎంఇఒ నివాళి

**ప్రజాశక్తి - దర్శి**

తాళ్లూరు మండలం ప్రాధమిక పాఠశాల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుబ్బరామిరెడ్డి (61) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్వగృహం చీమకుర్తి మండలం గురవారెడ్డిపాలెంలో తాళ్లూరు ఎంఈఓ జీవీ సుబ్బయ్య, పలువురు ఉపాధ్యాయులు శ్రద్దాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో పాటు ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వెంకటేశ్వరి, శ్రీనివాస్, అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూటీఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు సంతాపం ప్రకటించారు.

సమావేశంలో కాంగ్రెస్ నేత గంటా అంజిబాబు

## గుంటూరులో రా కదిలిరా సభ

**ప్రజాశక్తి - బాపట్ల జిల్లా**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక పాలనకు చరమ గీతం పాడండి అంటూ ఓటర్లకు కాంగ్రెస్ నేత గంటా అంజిబాబు సూచన చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొనేపుడి దేవరాజ్ నేతత్వంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏండకట్టారు. బిజెపి మత పరమైన అంశాలపై ఉన్న ధ్యాస నిరుపేదలపై లేదన్నారు. కాంగ్రెస్ పిలుస్తోంది రా కదలి రా అంటూ సరిక్రొత్త నినాదంతో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ఈనెల 7న గుం టూరులో రాజధానికి మద్దతుగా జరిగే కార్యక్రమంలో వైయస్ షర్మిలతో పాటు కర్ణాటక డిప్యూటీ సీఎం డికే శివ కుమార్, మాజీ కేంద్రమంత్రి జేడి శీలం, ఎస్‌కె మస్తాన్ వలీ, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజులు మాట్లాడ తారని పేర్కొన్నారు. దోనేపూడి దేవరాజ్, పళ్లపట్ల శంకర్ రెడ్డి, ఎస్‌కె బాజి, పాల్ రాజు, చింతా బాబురావు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రజాశక్తి - దర్శి**

స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో చలివేంద్రాన్ని దర్శి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి మొదటి నెలకు నీటిని సరఫరా చేయనున్నారు. తహశీల్దార్ గంగవరపు సుజాత, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, రాజారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి - పర్చూరు**

స్థానిక ఇందిరా కాలనీ వాసులు వైసిపి కార్యాలయం నందు తమ సమస్యలను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను విని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. వీరి వెంట వైసిపి మండల కన్వీనర్ కటార అప్పారావు, లంక శివ, కంచనపల్లి రమేషు, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేడు టిడిపి శ్రేణులతో సమీక్ష

**ప్రజాశక్తి - బల్లికురవ రూరల్**

పుట్టావారిపాలెం (అడ్డరోడ్డు) క్యాంపు కార్యాలయంలో బల్లికురవ మండలంలోని గ్రామాల కార్యకర్తలతో నేడు సమావేశం ఉన్నట్లు ఎంఎల్ఎ గొట్టిపాటి రవి తెలిపారు.

సచివాలయం ప్రారంభిస్తున్న గాదె వెంకటరెడ్డి, బాలాజీ

## అభివృద్ధి కార్యక్రమాల్లో బాలాజీ

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

మండంలోని పావులూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ ఇన్‌ఛార్జి యడం బాలాజి, మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోలు బంకు, పిఏసిఎస్ నూతన గోడౌను, గ్రామ సచివాలయం-2 నూతన భవనం, రైతు భరోసా కేంద్రం, జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి నాయకులు వివరించారు. జగనన్నతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు గాదె మధుసూధనరెడ్డి, సర్పంచ్ బి లుధియమ్మ, సొసైటి ఛైర్మన్ పులఖండం రామకృష్ణారెడ్డి, ఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపిపి బండారు అనూష రాజ్‌కుమార్, బండారు ప్రభాకర్‌రావు, బద్రిరెడ్డి, సుబ్బారెడ్డి, బట్టు శంకరం, వెంకారెడ్డి, రామాంజమ్మ, పరుశురామిరెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

**ప్రజాశక్తి - పెద్దదోర్నాల**

భవిష్యత్ గ్యారెంటీ టిడిపితోనే సాధ్యమని టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. చిన్న దోర్నాలలోని ఎస్సీపాలెంలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. ఇంట్లో చదువుతున్న ప్రతి ఒక్కరికీ ఏటా రూ.15వేలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా రూ.1500 అందజేస్తారన్నారు. ఏరువ మల్లికార్జునరెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, శ్రీనివాస యాదవ్, ఆదిరెడ్డి, సర్పంచ్ గుండారెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎపి అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. యూనియన్ జిల్లా కమిటి సమావేశం శుక్రవారం పద్మావతి అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల 42 రోజుల సమ్మె పోరాటం వల్ల ప్రభుత్వం నుంచి కొన్ని డిమాండ్లను సాధించుకున్నామని తెలిపారు. కార్మికుల సమిష్టి పోరాట పటిమ వల్లనే ప్రభుత్వం మెడలు వంచగలిగామని తెలిపారు. సమ్మె కాలపు వేతనాలు ఇవ్వడంతోపాటు, కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీలను ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలపు వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడిలకు వారంలో రకరకాల యాప్‌లు ప్రవేశపెట్టి పనిభారం పెంచిందన్నారు. అన్నీ రకాల యాప్‌లను ఒకే రకం యాప్ పరిధిలోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అర్హత ఉన్న హెల్పర్లకు వర్కర్లుగా ప్రమోషన్లు ఇవ్వడం లేదన్నారు. అనేక సార్లు స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చినా స్పందన ఉండటం లేదన్నారు. వెంటనే సమావేశం నిర్వహించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీలపై అధికారుల వేదింపులు ఆపకపోతే మరొక పోరాటం చేస్తామన్నారు. అంగన్‌వాడిలు మరింత ఐక్యతతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు కెవి సుబ్బమ్మ, ఎన్ ధనలక్ష్మి, ఎల్లమ్మ, హేమీమా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అన్నపూర్ణ

మహిళా దినోత్సవం రోజున

# సభలు, సమావేశాలు నిర్వహించాలి

### ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి పిలుపు

**ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్**

హింస లేని సమాజం కోసం, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని, ఆ దిశగా ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా విస్తృతంగా సభలు, సమావేశాలు నిర్వహించాలని ఆసంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. సంఘం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం ఐద్వా జిల్లా కార్యాలయంలో ఎస్.మాలతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ కార్మిక, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని అన్ని ముఖ్య కేంద్రాలలో ఈ నెల 1 నుంచి 15 వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. 1910 నుండి మహిళలకు ఓటు హక్కు కావాలని, మహిళా సమానత్వం కోసం, హింసలేని సమాజ స్థాపన కోసం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రపంచీకరణ విధానాలు మహిళల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని వివరించారు. ఉపాధి రహిత అభివృద్ధి, మితిమీరిన హింస, అధిక ధరలు తీవ్ర రూపం దాల్చాయని తెలిపారు. అనేక పోరాటాలతో సాధించుకున్న చట్టాల పరిరక్షణ కోసం మళ్లీ ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 1 నుంచి 15 వరకు మహిళలను సమీకరించి పెద్దఎత్తున సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12న ఐద్వా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఐద్వా కమిటీలు ఉన్న ప్రతి చోట ఐద్వా పతాకాలను ఆవిష్కరించాలని కోరారు. ఈ నెల 19న మహిళా ఉద్యమ నేత, పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా మహిళా మ్యానిఫెస్టో(ప్రణాళిక)ని తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఐద్వా నాయకులు ఎస్‌కె.నాగూర్‌బీ, జి.ఆదిలక్ష్మి, కె.రాజేశ్వరి, ఎస్‌కె.బషీరా, బి.గోవిందమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమాదేవి

# పొగాకు సరాసరి ధర రూ.231

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం మద్రిపూడి మండలం, చిలంకూరు గ్రామానికి చెందిన రైతులు 54 బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. మొత్తం కొనుగోళ్లు జరిగాయి. వేలంలో పొగాకు కిలో అత్యధిక ధర రూ.235 పలకగా అత్యల్ప ధర రూ.230 పలికింది. సరాసరిన పొగాకు కిలో రూ.231 పలికింది. వేలాన్ని వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం.రవికాంత్ నిర్వహించారు.

**కొండపి:** కొండపి పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం 45 పొగాకు బేళ్లు అమ్మకానికి వచ్చాయి. అందులో 43 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత రెండు బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు సరాసరి ధర రూ.230 పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. పొగాకు వేలంలో 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏ కష్టం వచ్చినా..

# వాసన్న ఉన్నాడని గుర్తుపెట్టుకోండి..

### ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

**ప్రజాశక్తి-కొత్తపట్నం**

ఏ కష్టం వచ్చినా మీ వాసన్న ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తపట్నం మండలం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఏర్పాటుచేసిన ఆసరా నాలుగో విడత రుణమాఫీ కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు హాజరయ్యారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చెక్కులను అందజేశారు. బాలినేని మాట్లాడుతూ కొత్తపట్నం బ్రిడ్జి పూర్తి చేయలేదని అడుగుతున్నారని, గత టిడిపి ప్రభుత్వంలో కేంద్ర నిధులతో బ్రిడ్జిని మొదలుపెట్టారని, కాంట్రాక్టర్ పూర్తి చేయకుండా వెళ్లిపోయాడని చెప్పారు. సొంత నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేయిస్తున్నానని చెప్పారు. రూ.రెండు కోట్లా 70 లక్షల వ్యయంతో పల్లెపాలెం నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, కొంతమంది ఇబ్బంది పడిరనా శాశ్వత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. జగనన్న ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, కొన్ని గ్రామ ప్రజలు అడుగుతున్నారని కలెక్టర్ అకౌంట్లో డబ్బులు రెడీగా ఉన్నాయని, రైతుల దగ్గర పొలాలు తీసుకొని వారికి జమ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ వసుంధర, ఆళ్ళ రవీంద్రనాథ్‌రెడ్డి, వాయుల మోహన్‌రావు, రాష్ట్ర మత్స్యశాఖ డైరెక్టర్ సుమతి, ఇనుగంటి పిచ్చిరెడ్డి, డాక్టర్ వీరరాఘవరావు, ఎక్స్ ఎంపీపీ బలగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

# సిఎఎ చట్ట సవరణలపై అవగాహన అవసరం

### డైరెక్టర్ శంకరరావు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ ఆఫ్ ఇండియా(సిఎఎ) చట్ట సవరణలపై ఆక్వా రైతులు అవగాహన కలిగి ఉండాలని, చెరువులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సిఎఎ డైరెక్టర్ శంకరరావు తెలిపారు. స్థానిక జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ చట్టం 2005 సవరణపై ఆక్వా రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. సదస్సుకు రొయ్యల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గినేని గోపీనాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సిఎఎ డైరెక్టర్ శంకంరావు మాట్లాడుతూ కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం 2005కు కేంద్ర ప్రభుత్వం 2023 ఆగస్టు 12న చట్ట సవరణలు చేసిందన్నారు. కొత్త మార్గదర్శకాలు ఆక్వా రైతులకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కొత్త నిబంధనలు 2024 జనవరి 9 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. ఈ సవరణ చట్టంలోని ముఖ్యాంశాలలో ఆక్వా చెరువుల విస్తీర్ణం 5 హెక్టార్ల వరకు ఆర్డీవో అధ్యక్షతన ఉన్న సబ్ డివిజనల్ కమిటీ రిజిస్ట్రేషన్ చేసుకోవటానికి సిఎఎకు సిఫారసు చేయవచ్చన్నారు. 5 హెక్టార్ల నీటి విస్తీర్ణం కంటే ఎక్కువ ఉన్న చెరువులు కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీ కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీకి సిఫారసు చేయవచ్చన్నారు. ఈ చట్ట సవరణలలో ఆసైన్డ్ భూములు, సొసైటీ భూములలో ఉన్న చెరువులకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించారన్నారు. గతంలో ఈ చట్టంలో ఉప్పు నీటి చెరువులుగా నమోదై కాల పరిమితి అయిపోయిన పాత చెరువులకు తిరిగి లైసెన్సులు కట్టి పునరుద్ధరించుకోవచ్చన్నారు. ఉప్పు నీటి చెరువులు లైసెన్సు కాగితం పోగొట్టుకున్న వారికి నకలు పొందే సదుపాయం కల్పించబడిందన్నారు. అక్వా చెరువులను కొనుగోలు చేసిన రైతుల పేర ఉన్న లైసెన్సులను బదిలీ చేసుకోవచ్చన్నారు. గతంలో అనధికారికంగా ఉప్పు నీటి చెరువులు చేస్తున్న రైతులకు లక్ష రూపాయల అపరాధ రుసుం, మూడు సంవత్సరాల జైలు శిక్ష వేసే అవకాశం ఉండేదన్నారు. ప్రస్తుత చట్టంలో అనధికార ఉప్పు నీఇ చెరువులు చేస్తే హెక్టారు నీటి విస్తీర్ణానికి రూ.10 వేలు మొదటి తప్పుగా విధించబడుతుందన్నారు. రెండో సారి కూడా అదే తప్పు చేస్తే రూ.15 వేలు, మూడోసారి కూడా చేస్తే రూ.25 వేలు అపరాధ రుసుం విధిస్తారన్నారు. ఉప్పు నీటి రొయ్యల పిల్లలు లేదా పిల్లల హేచరీలు అనధికారికంగా ఉత్పత్తి చేస్తే మొదటి తప్పుగా రూ.50 వేలు, రెండోసారి కూడా అదే తప్పు చేస్తే రూ.75 వేలు, మూడో సారి లక్ష రూపాయలు అపరాధ రుసుం విధించబడుతుందన్నారు. ప్రకాశం జిల్లాలోని ఆక్వా రైతులు వారి చెరువులకు సంబంధించిన రిజిస్ట్రేషన్, రెన్యువల్ తప్పక చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో ఒక షెడ్యూల్ వేసుకుంటే తమ ప్రతినిధులు ఆక్వా రైతుల చెరువులను రిజిస్ట్రేషన్ చేస్తారని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా మత్స్యకార అధికారి ఏ.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆక్వా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆక్వా రైతులు వారి చెరువులను సిఎఎలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజు, రొయ్యల రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంతూరి సుబ్బారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి జిల్లా ఏఇ భాస్కర్ వర్మ, మత్స్య శాఖ ఏడీ ఏ.ఉషా కిరణ్, ఎఫ్‌డిఒ రవికుమార్, సిఎఎ అధికారులు రమేష్, రాం ప్రసాద్, మత్స్య శాఖ సిబ్బంది, రొయ్యల రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ శంకరరావు

# తెలుగుదేశం పార్టీని ఆదరించాలి

- మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు
- ఉత్సాహంగా 'జనం కోసం జనార్ధన్'

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం ఒంగోలు నగరంలోని 2వ డివిజన్ కేశరాజుగుంటలో నిర్వహించారు. కేశరాజుకుంటకు చేరుకున్న దామచర్ల జనార్ధనరావుకి స్థానిక నాయకులు పూలమాలలు, పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. పలువురు మహిళలు హారతులిచ్చి ఆహ్వానించారు. కార్యక్రమం లో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఆయన మళ్లీ సిఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, ఇందుకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, షేక్ కపిల్ బాషా, 2వ డివిజన్ అధ్యక్షులు రాయపాటి బాబురావు, అట్లూరి వెంకటేశ్వర్లు, పటాపంజుల దుర్గ మల్లేశ్వరి, పిన్ని వెంకటేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనార్ధన్‌కి హారతి ఇస్తున్న ఓ మహిళ